జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 1-11-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 499 పేజీలు: 4 వెల : రూ.7



# వనభూమి.. విధ్వంసం

* చెట్లపై నరమేధం * అటవీ భూమిలో అక్రమాల పర్వం * 72.5 హెక్టార్ల భూమిలో చెట్లు నరికివేత * సునామీ పునరావాస ప్రాజెక్ట్‌లో నాటిన వేలాది చెట్లు * యంత్రాలతో సరుగుడు, తాడి చెట్ల తొలగింపు * వన సంరక్షణ సమితి ఆగ్రహం * ఎచ్చెర్ల మండలం కొత్తదిబ్బలపాలెం వద్ద ఘటన * ఫిర్యాదు చేసినా పట్టించుకోని అటవీశాఖ

'వనమంటే మన ప్రాణం... చెట్టంటే ఒక ఊపిరి...' ఈ మాటల అర్థం తెలుసుకోవడానికి పెద్ద పోలమ్మ వన సంరక్షణ సమితి సభ్యుల కళ్లలో ఒక్కసారి చూడాలి. ఏళ్ల కష్టంతో పెంచిన సరుగుడు, తాడి చెట్లు యంత్రాల గర్జనలో కూలిపోతుండగా, ఆ వనభూమి నిశ్శబ్దంగా ఏడుస్తోంది. ఒకవైపు మట్టి దుమ్ముతో కప్పబడి పోయిన పచ్చదనం, మరోవైపు చెట్లు నరికి పడేసిన ఖాళీ అటవీ మైదానం - ఇవే ఇప్పుడు ఆ గ్రామానికి ఒక శాపంగా మారాయి. ప్రభుత్వ అనుమతి లేకుండా వనభూమిలో జెసిబిలతో దూసుకెళ్లి చెట్లను నరికేస్తే, ప్రకృతి కూడా ఏం చెప్పాలో తెలియని స్థితిలో నిలిచిపోయింది. ఎచ్చెర్ల మండలం డి.మత్స్యలేశం పంచాయతీ పరిధిలోని కొత్తదిబ్బలపాలెం గ్రామం వద్ద వన సంరక్షణ భూమిలో చెట్ల నరమేధం జరిగిందని, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని 'శ్రీ పెద్ద పోలమ్మ వన సంరక్షణ సమితి' జిల్లా అటవీ అధికారికి ఫిర్యాదు చేయడంతో ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

**శ్రీకాకుళం, అక్టోబరు31 (వార్త):** సమితి సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం, ప్రభుత్వం సుమారు 72.5 హెక్టార్ల వనభూమిని స్థానిక వన సంరక్షణ సమితికి కేటాయించింది. గతంలో సునామీ పునరావాస ప్రాజెక్ట్ కింద ఆ భూమిలో సరుగుడు, తాడి చెట్లు వేల సంఖ్యలో నాటారు. సంవత్సరాలుగా సమితి సభ్యులు ఆ వనాన్ని కాపాడుతున్నారు. ఇటీవలే శ్రీనివాసరాజు అనే వ్యక్తి, ఈ భూమిపై హక్కులు ఉన్నట్టు పేర్కొంటూ, జెసిబి యంత్రాలను దింపి చెట్లు నరికివేసి రహదారి వేసుకున్నాడు. ఈ దాడిలో సుమారు వేయికి పైగా చెట్లు నేలమట్టమయ్యాయని సమితి పేర్కొంది.

### వన సంరక్షణ కృషి వృథా అవుతోంది..


ప్రభుత్వం ఇచ్చిన భూమిని మేము ఎంతో కష్టపడి కాపాడుతున్నాం. ఇప్పుడు యంత్రాలతో చెట్లు నరికి పాడు చేస్తున్నారు. ఇది వన నాశనానికి దారితీస్తుందని సమితి సభ్యులు పేర్కొన్నారు. మా కష్టానికి పండిన వనం ఇలాగే నాశనం అవుతుంటే అటవీ శాఖ చర్యలు తీసుకోవాలి. ఈ ఘటనపై సమితి తరపున జిల్లా అటవీ అధికారికి వారంతా ఫిర్యాదు కూడా చేశారు. భూమి స్థితిగతులు పరిశీలించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అటవీ శాఖ అధికారులు లేఖను




స్వీకరించినప్పటికీ ఇంకా అధికారిక స్పందన రాలేదు.

### పర్యావరణానికి తీవ్ర నష్టమంటున్న స్థానికులు

తీరప్రాంతంలో చెట్లు సముద్ర అలల ప్రభావాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇప్పుడు చెట్లు నరికి వనభూమిని బీడుగా మార్చడం పర్యావరణానికి ప్రమాదకరమని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. స్థానికులు కూడా ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన వెనుక భూమి ఆక్రమణ మాఫియా చేతులు ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వన సంరక్షణ సమితి మాత్రం మా వనం కాపాడే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేసింది.


Koda Harisuwami
Ch Sriramulu 9701064141
G. Kameswara Rao (President)
(Vice President)



(తీర ప్రాంతంలో బలరాంపురం, బడివానిపేట, కొయ్యాం, గణగళ్లవానిపేట, శ్రీకూర్మం, కళింగపట్నం, తోనంగి ఇలా పలుచోట్ల తీరంలోనే అటవీ శాఖ భూములను కాజేస్తున్నది ఎవరు? అక్కడ ఎలాంటి నిర్మాణాలు వెలిశాయి. వారికి సహకరిస్తున్నది ఎవరు? ఇలాంటి అంశాలతో తదుపరి సంచికలో కలుద్దాం)

# సమాజ భద్రతలో... పోలీసులు కీలకం

* పోలీసు సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటాం
* కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డి
* ముగిసిన అమరవీరుల వారోత్సవాల కార్యక్రమాలు
* నగరంలో కొవ్వొత్తుల ర్యాలీ






2లో

## సర్దార్ వల్లభాయ్ పటేల్.. యువతకు ఆదర్శం

* ప్రతి ఒక్కరూ పటేల్ జీవిత చరిత్రను తెలుసుకోవాలి * 550 సంస్థానాలను ఏకం చేసిన ఉక్కుమనిషి * జాతీయ ఐక్యతా యాత్ర ఉత్తరాంధ్ర కన్వీనర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడికుదిటి ఈశ్వరరావు * సిక్కోలులో సర్దార్-150ఏక్తా మార్చ్

2లో




ప్రభుత్వానికి కట్టవలసిన ఆదాయానికి శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు గండికొడుతున్నారు. వారి స్వార్థం కోసం ప్రభుత్వానికి ఆదాయం రాకుండా ఎన్నెన్ని చేయాలో, ఏమేం చేయాలో అన్నీ చేస్తున్నారు. త్వరలో మీ ముందుకు సమగ్ర కథనాలతో జాతీయ వార్తలో త్వరలో..

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**కోటబొమ్మాళి, అక్టోబరు 31 (వార్త):** పెద్దబమ్మిడి పంచాయతీ నిమ్మాడ కాలనీకి చెందిన బలివాడ మోహన్ (45) నిమ్మాడ-తిలారు రోడ్డులోని గ్రానైట్ కంపెనీకి సమీపంలోని తోటలో చెట్టుకు ఉరివేసికొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే మృతుడు చిన్నబమ్మిడి జంక్షన్లోని వేబ్రిడ్జిలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఇతని భార్య పెద్ద బమ్మిడి గ్రామంలో చిన్న కిరాణి షాపును నడిపేది. వ్యాపారం సరిగా లేక తన చెల్లెలు శ్రీకాకుళం కుటుంబంతో వచ్చేయమనగా రెండు ఏళ్ళ క్రితం కుటుంబంతో వెళ్ళిపోయారు. శ్రీకాకుళం కొత్తరోడ్డు దగ్గర కిరాణా షాపు నడుపుతున్నారు. మృతుడు గత కొంత కాలంగా మనసికరుగ్మతతో బాధపడుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. గురువారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో నిమ్మాడ జంక్షన్ వద్ద తన అన్న తిరుపతి ఇంటికి వచ్చాడు. ఆ తర్వాత అక్కడి నుంచి జలుమూరు మండలం కొండకామేశ్వరి పేట తన చెల్లెలు కరకవలస జ్యోతి దగ్గరికి వెళతానని చెప్పి వెళ్ళిపోయాడు. మోహన్ చెట్టుకు ఉరివేసుకొని ఉన్న విషయం గ్రానైట్ సిబ్బంది చూసి స్థానిక పోలీసులకు, మృతుడు కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతుడు భార్య హేమలత ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి. సత్యన్నారాయణ తెలిపారు.

# సమాజ భద్రతలో పోలీసులు కీలకం

**✻ పోలీసు సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటాం ✻ కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర రెడ్డి ✻ ముగిసిన అమరవీరుల వారోత్సవాల కార్యక్రమాలు ✻ నగరంలో కొవ్వొత్తుల ర్యాలీ**

**శ్రీకాకుళం,అక్టోబరు31(వార్త):** రాష్ట్రీయ ఏక్తా దివస్, అమర వీరుల వారోత్సవాల ముగింపు కార్యక్రమం సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ డే అండ్ నైట్ జంక్షన్ వరకు సాగింది. ఈ ర్యాలీలో ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజు, ఎమ్మెల్యే గొండు శంకర్, పోలీసు అధి కారులు, సిబ్బంది, మహిళా పోలీసులు, విద్యార్థులు పాల్గొని, అమర వీరుల త్యాగాలను స్మరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమర వీరుల త్యాగాలు మన దేశ ఐకమత్యం, సమగ్రతకు పునాది అని తెలిపారు. వారి స్ఫూర్తి మనందరికీ ప్రేరణగా నిలుస్తుందని చెప్పారు. యువత దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలన్నారు. ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన ఐక్యత మార్గం, అమర వీరుల త్యాగాలు మనందరినీ దేశభక్తి వైపు నడిపిస్తున్నాయన్నారు. సమాజ భద్రత, దేశ ఐకమత్యం కాపాడడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని తెలి పారు. పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి సామాజిక ఐక్యతకు కట్టు బడి ఉంటుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ అమర వీరుల త్యాగాల స్ఫూర్తి ప్రతి ఒక్కరికి దేశభక్తి,



కర్తవ్య నిబద్ధతను నేర్పుతుందన్నారు. ఈ ర్యాలీ ముగింపు సందర్భంగా పాల్గొన్న అధికారులు డే అండ్ నైట్ కూడలి వద్ద మానవ హారంగా ఏర్పడి కొవ్వొత్తులతో అమర వీరుల స్మార కార్థంగా మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.వి. రమణ, డీఎస్పీలు వివేకానంద, శేషాద్రి, సీఐలు, ఆర్ఐలు, పెద్ద ఎత్తున పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.






# సర్దార్ వల్లభాయ్ పటేల్.. యువతకు ఆదర్శం

**✻ ప్రతి ఒక్కరూ పటేల్ జీవిత చరిత్రను తెలుసుకోవాలి ✻ 550 సంస్థాలను ఏకం చేసిన ఉక్కుమనిషి ✻ జాతీయ ఐక్యతా యాత్ర ఉత్తరాంధ్ర కన్వీనర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడికుదిటి ఈశ్వరరావు ✻ సిక్కోలులో సర్దార్-150ఏక్తా మార్చ్**

**శ్రీకాకుళం, అక్టోబరు 31(వార్త):** సర్దార్ వల్లభాయ్ పటేల్ యువతకు ఆదర్శమని, స్వాతంత్ర్యం తర్వాత సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశంలోని పలు సంస్థానాలను ఏకం చేసి అసాధ్యమైన పనిని సుసాధ్యం చేశారని జాతీయ ఐక్యతా యాత్ర ఉత్తరాంధ్ర కన్వీనర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడికుదిటి ఈశ్వరరావు అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కళావేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్, బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈశ్వరరావు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశానికి చేసిన సేవలు యువతకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఏక్తా యాత్ర ర్యాలీని నిర్వహించామన్నారు. పటేల్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ భారత దేశానికి అఖండ రూపాన్ని ఇచ్చినందుకు గాను భారత దేశపు ఉక్కు మనిషిగా పటేల్ బిరుదు పొందారన్నారు. సర్దార్ వల్లభాయ్ ఆశయ సాధనకు ప్రధాని మోదీ ఎన్నో సంస్కరణలు తీసుకువస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలో భారత్ ను అగ్ర స్థానంలో




ఉండే విధంగా ప్రధాన మంత్రి ఎంతో కృషి చేస్తున్నట్లు వివరించారు. మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ప్రతీ అంశంలోను భారత ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. యువత పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోయే యువజనోత్సవాల్లో కూడా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వైస్ ఛాన్సలర్ ప్రొ.రజని మాట్లాడుతూ ఎవరూ చేయని 565 సంస్థానాలను దౌత్యం ద్వారా భారత దేశంలో విలీనం చేసినట్లు తెలిపారు. చదువుకున్న వారు విదేశాలకు వెళ్లకుండా భారత దేశం నిర్మాణానికి తోడ్పాటునివ్వాలి చెప్పారు. మేరా యువ భారత్ శ్రీకాకుళం డిప్యూటీ డైరెక్టర్ వెంకట్ ఉజ్వల్ మాట్లాడుతూ జిల్లాలో ఏక్తా యాత్ర ర్యాలీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇది మొదటి ర్యాలీ అని, రెండవ ర్యాలీని ఎచ్చెర్ల నియోజకవర్గంలో నిర్వహిస్తామని తెలిపారు. అంతకుముందు నగరంలో సూర్యమహల్ కూడలి నుండి ఏడు రోడ్ల కూడలి మీదుగా డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కళావేదిక వరకు ఏక్తా యాత్ర ర్యాలీ సాగింది. భారత్ మాతకి జై అంటూ నినాదాలు చేశారు. నీరజ సుబ్రహ్మణ్యం అకాడమీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ర్యాలీలో బీజేపీ శ్రీకాకుళం జిల్లా మాజీ అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు, టీడీపీ పట్టణ అధ్యక్షులు పాండ్రంకి శంకర్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, ఆర్డీఓ కె.సాయి ప్రత్యూష, డిసిఎంఎస్ అధ్యక్షులు అవినాష్, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కమ్మినాన చెన్నకేశవరావు, యువజన సర్వీసులు శాఖ డిడి వెంకట్ ఉజ్వల్, ఆయుష్ జిల్లా అధికారి డాక్టర్ జగదీష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.అనిత, యన్ఎస్ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.దంతులూరి వనజ, ఎన్సీసీ అధికారి వంగా మహేష్, ప్రొఫెసర్ విష్ణుమూర్తి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వనజాక్షి, కేడెట్స్, యన్ఎస్ఎస్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, మహిళా కళాశాల విద్యార్థులు, మహిళా శిశు సంక్షేమ ఉద్యోగులు, స్కూలు విద్యార్థులు పాల్గొన్నారు.





### తోటాడ సర్పంచ్ పదవికి
## శారద రాజీనామా

**✻ ఉపసర్పంచ్ శ్రీనివాసరావును సర్పంచ్‌గా నియామకం ✻ ఉత్తర్వులు జారీ చేసిన డీపీవో**

**శ్రీకాకుళం, అక్టోబరు31(వార్త):** ఆమదాలవలస మండలం తోటాడ పంచాయతీ సర్పంచ్ మెట్ట శారద తన పదవికి రాజీనామా చేశారు. ఇటీవల ఆమె ఉపాధ్యాయురాలిగా ఎంపికైంది. దీంతో ఆమె సర్పంచ్ పదవికి రాజీనామా చేశారు. ఉపసర్పంచ్‌గా ఉన్న బెండి శ్రీనివాసరావును సర్పంచ్‌గా నియమిస్తూ జిల్లా పంచాయతీ అధికారి కె.భారతి సౌజన్య నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీడీవో ఆర్.వెంకటరావు, పంచాయతీ విస్తరణ అధికారి ఎ .గోపాలరావు ఉత్తర్వులు ఆయనకు అందించారు.

## మతలబుపేటలో రూ.కోటి 30 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం



**సరుబుజ్జిలి, అక్టోబరు 31(వార్త):** పల్లెల్ని సర్వాంగ సుందరంగా మార్చడమే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని ఆమదాలవలస ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ స్పష్టం చేశారు. సరుబుజ్జిలి మండలం మతల బుపేట గ్రామపంచాయతీలో రూ.కోటి 30 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ శివాల సూర్యం, జనసేన ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్, మండల అధ్యక్షులు అంబాల రాంబాబు, కూటమి నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## డిమిరియా బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు



**మందస, అక్టోబరు 31(వార్త):** ఎంతో ప్రాధాన్యత కలిగిన డిమిరియా బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని పలాస ఎంఎల్ఏ గౌతు శిరీషా అన్నారు. మందస మండలంలోని జిల్లుండ పంచాయతీలో గల డిమిరియా గ్రామ బ్రిడ్జిని శుక్రవారం పరిశీలించారు. రాజుల కాలంలో సునాముదిగెడ్డపై నిర్మించిన ఈ బ్రిడ్జి రైతులకు సాగునీరుతో పాటు డిమిరియా మీదుగా వెళ్లే ప్రజలు, పొలా లకు దారికి బ్రిడ్జి ఎంతో సౌకర్యంగా ఉంది. పూర్తిగా శిథిలావస్థకు బ్రిడ్జి చేరు కోవడంతో హుటాహుటిన ఇసుక బస్తాలు, కంకరతో బ్రిడ్జి కూలిపోకుండా పంచా యతీరాజ్ ఇంజనీరు ఆధ్వర్యంలో చర్యలు తీసుకున్నారు. ఒకవేళ బ్రిడ్జి కూలిపోతే మందసకు డిమిరియా ప్రాంత ప్రజలు సంబంధాలు తెగిపోతాయి. ఈ తరు ణంలో బ్రిడ్జి పరిస్థితిని ఎంఎల్ఏ శిరీషా పరిశీలించారు. కొత్తగా బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే అంచనాలు కూడా తయారు చేయడం జరిగిందని, నిధులను కూడా మంజూరు చేయిస్తామన్నారు. అనంతరం గ్రామ స్తులు డిమిరియా బ్రిడ్జి స్థితిగతులను వివరించారు. కార్యక్రమంలో డిమిరియా గ్రామపెద్దలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి నాయకులు ఉన్నారు.

## కంచిలిలో ఘనంగా కన్నె పూజ

**కంచిలి, అక్టోబరు 31 (వార్త):** శబరిమల అయ్యప్ప స్వామికి అత్యంత ప్రీతికరమైన కన్నె పూజా మహోత్సవం కంచిలిలో శుక్రవారం శ్రీ రాధాకృష్ణ మందిరం వద్ద వైభవంగా నిర్వహించారు. దుర్యోధన గురుస్వామి, రాజు గురు స్వామి, ఈశ్వర్ గురుస్వామి, తాతయ్య గురుస్వామి, బాలయ్య గురుస్వాముల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న కన్నె స్వాములకు ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## పొత్తంగిలో వైసీపీ రచ్చబండ



**మందస, అక్టోబరు 30(వార్త):** పొత్తంగిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణలో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం గ్రామ కమిటీల ఎంపిక జరిగింది. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దల్లి జానకిరెడ్డి, పార్టీ ఉపాధ్యక్షుడు పులారి పితాంబరం, రాష్ట్ర నాయకుడు ఎస్.ఢిల్లీరావు, జిల్లా కార్య దర్శి అగ్గున్న సూర్యారావు, పార్టీ నాయకులు బత్తిని లక్షణ్, దున్న హరికృష్ణ, మడియా రామకృష్ణ, బెలమర జీవన్, గౌరకల కేశవరావు, బోర గణపతి, ఇప్పిలి హరికృష్ణ, కర్రి జయరాం తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి రోజున దంపతుల రక్తదానం



**మందస, అక్టోబరు 31(వార్త):** పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం వంటి సందర్భాలలో కొంతమంది తమ మానవత్వాన్ని చాటుతున్నారు. ఆ నలుగురు ట్రస్టు ఉపాధ్యక్షుడు టెంక తేజేశ్వర రావు. ఆయన సతీమణి మోక్ష తమ వివాహ వార్షికోత్సవం శుక్ర వారం సందర్భంగా ఓ మంచి పని చేయాలని సంకల్పించారు. గీతంకృష్ణ, మానస్ అనే ఇద్దరు చిన్నారులు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని తెలుసుకుని రక్తదానం చేసి, వారిని ఆదుకున్నారు. వీరిద్దరూ చూపిన ఔదార్యానికి పలువురు అభి నందనలు తెలిపారు. ఈ దంపతులు చూపిన దాతృత్వాన్ని ఆదర్శంగా తీసుకుని, రక్తదానం చేయాలని ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పిచ్చుక పాపారావు పిలుపునిచ్చారు. ఆ నలుగురు ట్రస్ట్ సభ్యులు ప్రతీ నెల తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు సమయానికి రక్తం అందిస్తున్నారు. ఎందరో తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు ప్రతీ నెల రక్తం అందిస్తున్న ఆ నలుగురు ట్రస్ట్ సభ్యులు సానా ఈశ్వరరావును పలువురు అభినందించారు.

## ఘనంగా యూత్ ఫెస్టివల్



**కంచిలి, అక్టోబరు 31(వార్త):** కంచిలి మండలం మఠం సరియపల్లి గ్రామంలో గల ఏపీ మోడల్ స్కూల్లో యూత్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు వ్యాసరచన పోటీలు డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన పలువురు విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్. శివప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పరిపూర్ణమైన ఉత్తమ విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటాలని కోరారు.

## కోటి సంతకాలపై సమీక్ష



**ఇచ్ఛాపురం, అక్టోబరు 31(వార్త):** మున్సిపాలిటీలో వార్డ్ కమిటీలు, కోటి సంతకాల కార్యక్రమంపై జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ సమీక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతి దివ్య, సుగ్గు ప్రేమ్ కుమార్, సాలిన ఢిల్లీ, పి.తేజేశ్వరరావు, నీలపు ఢిల్లీ, ప్రదీప్ శామ్యూల్, కాళ్ళ మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో..ఇద్దరి అరెస్టు

**సారవకోట, అక్టోబరు 31(వార్త):** బుడితి గ్రామానికి చెందిన నిక్కు చెల్లమ్మపై (78) దాడి కేసులో నిందితులను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. నరసన్నపేట సీఐ వివరాల మేరకు మద్యానికి, జల్సాలకు అలవాటుపడ్డ దేవి శ్రీ ప్రసాద్, గోపి ఈ 28వ తేదీన అర్ధరాత్రి చెల్లమ్మపై దాడి బంగారాన్ని దొంగలించారు. చెల్లమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.



# యువజనోత్సాహం

- సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికగా సాగిన మండలస్థాయి పోటీలు
- పర్యవేక్షించిన ప్రిన్సిపాల్ పి.పద్మావతి
- ఆడి..పాడిన విద్యార్థినీ, విద్యార్థులు

**సరుబుజ్జిలి, అక్టోబరు 31(వార్త):** స్వామి వివేకానంద జయంతి వేడుకలను పురస్కరించుకుని యువజన సర్వీసులు సెట్ శ్రీ ఆధ్వర్యంలో సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికగా ప్రిన్సిపాల్ పైడి పద్మావతి పర్యవేక్షణలో శుక్రవారం మండల స్థాయి యువజనోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువత కీలకభూమిక వహించాలని, నవ సమాజ నిర్మాణం కోసం పాటు పడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు.

**వివిధ అంశాల్లో పోటీలు..**

మండల పరిధిలోని వివిధ విద్యాసంస్థల నుంచి హాజరైన విద్యార్థులు వివిధ అంశాల్లో జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రదర్శనలు కనబర్చారు. జానపద నృత్యాలు, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో సరుబుజ్జిలి కళాశాల ఎన్.ఎస్.ఎస్. పీఓ రమేష్ సాహు, జి.శ్రీనివాసరావు, వినోద్ రాజ్, గోవిందరావు, వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.




## నిజాయతీకి నిలువెత్తు రూపమే 'సీర'

**-వర్ధంతి సభలో మాజీ మంత్రి శివాజీ, ఎమ్మెల్యే శిరీష - ఘనంగా నివాళులర్పించిన టీడీపీ నేతలు**



**మందస, అక్టోబరు 31(వార్త):** నిజాయితీ నిలువెత్తురూపమే 'సీర నాగేశ్వరరావు' అని మాజీ మంత్రి గౌతు శ్యామసుందరశివాజీ, పలాస ఎంఎల్‌ఏ గౌతు శిరీషా అన్నారు. మందస మండలంలోని డిమిరియా గ్రామంలో స్వర్గీయ సీర నాగేశ్వరరావు 13వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగేశ్వరరావు ఎంతో కృషితో పట్టుదలతో ఎదిగారని, ఆయన లేని లోటు పూడ్చలేనిదన్నారు. సమస్యల సాధకునిగా, ప్రతీ సమస్యను పరిష్కరించడంలో ఎంతో చురుకైన పాత్ర వహించేవారన్నారు. ఎంతో సన్నిహితునిగా, 'గౌతు' కుటుంబ సభ్యునిగా సీర నాగేశ్వరరావు చేసిన సేవలు మరవలేనివన్నారు. ఎంపీపీగా, రాజకీయ నాయకునిగా సమస్యలను నాగేశ్వరరావు పరిష్కరించేవారన్నారు. ఎల్లప్పుడూ శాంతంగా, చిరునవ్వుతో ఉండే నాగేశ్వరరావు వంటి నాయకుడు రాజకీయాలకు ఎంతో అవసరమన్నారు. నమ్మిన సిద్ధాంతాలు కోసం, పార్టీ కోసం అహర్నిశలు నాగేశ్వరరావు కష్టపడేవారని, ఆయన లేని లోటు పార్టీకి తీరనిది అన్నారు. అంతకు ముందు సీర నాగేశ్వరరావు విగ్రహానికి దేశం, జనసేన, బీజేపీ నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, పీరుకట్ల విఠల్ రావు, దాసరి తాతారావు, రట్టి లింగరాజు, తమిరియా భాస్కరరావు, నాగేశ్వరరావు కుమారుడు సీర సంతోష్, రాజాన మహేష్, దుంకురు తిరుపతి, బమ్మిడి కర్రయ్య, ముంజేటి చంద్రశేఖర్, కర్తల ఆనందరావు, సాలిన మాధవరావు, మంగులోపాత్రో, ముదుమించి నవీన్ కుమార్, కొంటేన లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.


## 'ఆదిత్య'లో వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

**మందస, అక్టోబరు 31(వార్త):** బాలిగాంలో గల ఆదిత్య కళాశాలలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించడం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బొంగి ప్రవీణ్, ఎన్ఎస్ఎస్ పీఓలు ఎస్.మన్మధరావు, బి.కృష్ణారావు, ఎం.రవిశంకర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం తర్వాత, దేశంలోని దాదాపు 562 స్వదేశీ సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేసి, దేశాన్ని ఏకం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పటేల్ కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన చేసిన ఈ అద్భుతమైన కృషికి నివాళిగా ఆయన జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా భారత ప్రభుత్వం 2014లో ప్రకటించిందన్నారు. భారతదేశ మొదటి ఉప ప్రధానిగా, మొదటి హెూం మంత్రిగా, సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు మరువలేనివన్నారు.




ఈ దినోత్సవం దేశ ప్రజలలో ఐక్యత, సమగ్రత, భద్రత పట్ల అవగాహన కల్పించడం, ఈ విలువలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సర్దార్ పటేల్ 'భారతదేశపు ఉక్కు మనిషి' అని నినాదించిన విద్యార్థులు 'సర్దార్' ఆకృతిలో కూర్చోన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బొంగి ప్రవీణ్, ఎన్ఎస్ఎస్ పిఓలు ఎస్.మన్మధరావు, బి.కృష్ణారావు, ఎం.రవి శంకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అధికారుల అలసత్వం.. ప్రజలకు నరకప్రాయం



**నరసన్నపేట, అక్టోబరు 31(వార్త):** నరసన్నపేటలోని కలివరపు వారి పేట, జోగంపేట వీధిలో కొద్ది రోజులుగా కురిసిన వర్షాలకు మురుగు, వర్షపు నీరు వీధి రహదారిపై చేరింది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఈ దుస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం మాత్రం శూన్యమని ఆరోపిస్తున్నారు. ఫలితంగా దోమల సంతతి వృద్ధి చెంది అనారోగ్యానికి గురి అవుతున్నామని వాపోతున్నారు.



## ముంపు పొలాల పరిశీలన

**ఇచ్ఛాపురం, అక్టోబరు31(వార్త):** రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్‌బాబు ఇన్నేసుపేటలో మొంతా తుఫాన్ కారణంగా ముంపునకు గురైన వరి పంట పొలాలను పరిశీలించారు. తులసిగాం పంచాయతీలో పద్మాపురం గెడ్డ వరద ప్రాంతంలో పర్యటన (రైతులు) అన్నదాతలకు వరి పంటలు నష్టం గూర్చి అధికారులతో కలిసి పర్యవేక్షించారు. తహశీల్దార్ వెంకటరావు, ఎంపీడీవో ప్రభాకర్‌రావు, వ్యవసాయ శాఖ అధికారి అజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామంలో వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమ లో మండలం మాజీ ఎంపీపీ దక్కతఢిల్లీరావు , డి కామేశ్వరరావు, సారధి, శంకర్ నారాయణ, పైలా వాసు, గురునాథ్,హేమరాజు,బైరాగి,కామరాజు, రామయ్య, రైతులు ఇతర అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానసిక రుగ్మతలకు విద్యార్థులు దూరంగా ఉండాలి



**సోంపేట, అక్టోబరు 31 (వార్త):** అంతర్గత మానసిక రుగ్మతలకు విద్యార్థులు దూరంగా ఉన్నప్పుడే విజయాలు సాధ్యమవుతాయని ప్రముఖ మనోవికాస నిపుణుడు రామ్ బుడ్డి గణపతి పేర్కొన్నారు. సోంపేట మండలం కొర్లాం కు చెందిన గణపతి శుక్రవారం ఒడిశాలోని భద్రక్ పట్టణంలో ఎస్ బి డి ఇంటర్నేషనల్ స్కూల్లో పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు మనోవికాస తరగతులు నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి, తల్లిదండ్రులు ఉపాధ్యాయుడు, సమాజం అనే నాలుగు చక్రాల రదానికి విద్యార్థి సారధికావాలని అన్నారు. విద్యార్థి దశలో సాకులు చెప్పకుండా విజయాల సాధనకు నిరంతరం ఇష్టపూర్వకంగా శ్రమించాలని కోరారు. సామాజిక పరిస్థితులు, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చదువుల్లో నిరంతరం నైపుణ్యాలు పెంచుకుంటూ ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్ దేవాసిస్ దీక్షిత్, ఉత్కల మ్యూజిక్ డైరెక్టర్ శుభోడ్ కుమార్ నాయక్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో రైతు మృతి



**నరసన్నపేట, అక్టోబరు 31(వార్త):** నడగాంలో పాముకాటుకు ఒకరు మృతి చెందారు. గ్రామస్థుడు కరణం రామదాసు (40) గురువారం సాయంత్రం తన పొలంలో నిల్వ ఉన్న నీటిని బయటకు తోడేందుకు వెళ్లి తిరిగి వస్తుండగా పాము కాట ేసింది. స్థానికులు హుటాహుటిన నరసన్నపేట ఏరియా ఆసు పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు చేసి మృతి చెందినట్లు ధ్రువీకరించారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ప్రమాద బాధిత కుటుంబానికి అండగా..



**కవిటి, అక్టోబరు 31(వార్త):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి శ్రీకాకుళం లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దూగా న రామ్మూర్తి కుటుంబానికి అనేకమంది అండగా నిలుస్తున్నారు. తోచిన ఆర్థిక సహాయాలను అందిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం బల్లపుట్టుగ గ్రామానికి చెందిన సి ఆర్ పి ఎఫ్ జవాన్ బల్ల ప్రశాంత్ తో పాటు అతని స్నేహితులు కలిసి 15 వేల రూపాయలు నగదు సహాయం బల్ల లోకనాథం చేతుల మీదుగా బాధితు కుటుంబానికి అందించారు. అలాగే కొమ్ము పుట్టుగ గ్రామం నుంచి బై రెడ్ల వెంకట్రావు మంగి మాధవరావు తదితరులు చేతులు మీదుగా ఐదు వేల రూపాయల సహాయం అందించి వారి పెద్ద మనసును చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పోలాకి -పిరియా రోడ్డుపై గుంతలు పూడ్చండి

-జన సైనికుల విజ్ఞప్తి



**పోలాకి, అక్టోబరు 31(వార్త):** పోలాకి నుంచి పిరియా వెళ్ళే ప్రధాన రహదారి లో గంగివలస గ్రామం షెడ్ సమీపంలో సుమారు 20 నుంచి 30 మీటర్ల మేర రోడ్డుపై గుంతలు ఏర్పడి తీవ్రంగా దెబ్బతిన్న పరిస్థితి నెలకొంది. ఈ మార్గంలో ప్రతి రోజూ ద్విచక్ర వాహనాలు, ఆటోలు, క్యాబ్‌లు, స్కూల్ బస్సులు ఎక్కువగా రాకపోకలు జరుపుతుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులతో ఈ రహదారి రద్దీగా మారుతుండగా, రాత్రి వేళల్లో ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని స్థానికులు భయపడుతున్నారు. ఇటీవలి వర్షాలతో రోడ్డులోని గుంతలు మరింత పెరగడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. ఈ నేపథ్యంలో వాహనదారుల భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు వెంటనే తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపట్టి రహదారి సజావుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పోలాకి మండల జనసైనికులు కోరుతున్నారు.

# వైభవంగా అలేఖ పరబ్రహ్మ మహా యజ్ఞం



**సోంపేట, అక్టోబరు 31(వార్త):** సోంపేట పట్టణం బిరుసువాడ కాలనీ సమీపంలో సిద్ధ విద్యాధర బాబా మహిమ ఆశ్రమంలో కార్తీక దశమి శుక్రవారం నాడు నిర్వహించిన లోక కళ్యాణ మహా యజ్ఞం అంగరంగ వైభవంగా జరిగింది. ఎంతో భక్తిశ్రద్ధలతో అనేక స్వాముల సమక్షంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి, సోంపేట పట్టణం నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు గోత్రనామాలతో మహా యజ్ఞం వద్ద పూజలు నిర్వహించారు. సామాన్య భక్తులే కాకుండా రాజకీయ ప్రముఖులు కూడా హాజరయ్యారు. ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బందారం ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాలం అశోక్, మాజీ ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ, ఎంపీపీ డాక్టర్ నిమ్మన్ దాసు, జడ్పిటిసి తడక యశోద, స్థానిక పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ మల్ల వెంకటరమణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం నుంచి వివిధ పూజా కార్యక్రమాలతో పాటు నిర్వహించిన మహా యజ్ఞం 24 గంటల పాటు కొనసాగి శనివారం ఉదయం పూర్ణాహుతితో ముగియనుంది. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు సోంపేట కు చెందిన శ్రీ కోదండరామ ఆలయ ట్రస్ట్ అధ్యక్షుడు బీన ఆనంద్ తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. లోక కళ్యాణం కోసం అలేఖ స్వాములు నిర్వహించిన ఈ మహా యజ్ఞం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ఉద్యమించాలి

**సారవకోట, అక్టోబరు 31(వార్త):** అలుదు జంక్షన్ వద్ద ఉన్న వీబీఆర్ కళ్యాణమండపంలో చిన్న గుజ్జివాడ – పెద్ద గుజ్జివాడ – అన్నుపురం క్లస్టర్ పరిధి మరియు కిడిమి – జమచక్రం క్లస్టర్ పరిధిలో రచ్చబండ (కార్యకర్తలతో కృష్ణచైతన్య) కార్యక్రమం ఘనంగా జరిగింది. యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలనే నిర్ణయాన్ని తిప్పికొట్టేందుకు వైఎస్ఆర్సీపీ నాయకులు, ప్రజలు, విద్యార్థులు స్వచ్ఛందంగా ప్రారంభించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇంటింటికి రేషన్ పంపిణీని ఆపేసి, ఇంటింటికి మద్యం సరఫరా చేసే పథకం ప్రారంభించిన చంద్రబాబు ప్రభుత్వానికి ప్రజలు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలకు పెద్ద పేట వేసి రాబోయే మన ప్రభుత్వంలో కార్యకర్తల ద్వారానే పాలన సాగుతుందని హామీ ఇచ్చారు. గ్రామ కమిటీలు త్వరితగతిన పూర్తిచేసి కేంద్ర కార్యాలయానికి పంపాలని సూచించారు. అలాగే కార్యకర్తలకు కూటమి నాయకులు లేదా అధికారులు ఎలాంటి అన్యాయం చేసినా, ఆక్రమణ జరిగినా అవి డిజిటల్ బుక్లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు శ్యాం ప్రసాద్ రెడ్డి, మండల అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ,



డీఎల్‌డీఏ చైర్మన్ నక్క తులసీదాస్, జిల్లా కార్యదర్శి యాళ్ళ శ్యామసుందర్, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు పల్లి కృష్ణారావు, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు యడ్ల రంగారావు, మండల యూత్ అధ్యక్షులు కొండాల బాబురావు పాల్గొన్నారు.

# నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి



**మెళియాపుట్టి, అక్టోబరు 31(వార్త):** విద్యార్థి దశనుండే విద్యతో పాటు వివిధ రంగాలలో ప్రతిభను కనబరిచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ బోరవెల్లి చంద్రమౌళి అన్నారు. మెళియాపుట్టిలో గల ఎస్ డి ఆర్ ఆర్ ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రమౌళి నేతృత్వంలో శుక్రవారం మండల స్థాయి యూత్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు, యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని ఆయన బోధన్లతో యువతలో స్ఫూర్తినింపి, సామాజిక సేవకు ప్రాముఖ్యతను ఇవ్వడానికి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి వివేకానంద బోధనలతో ముందుకు సాగి, పది మందికి ఆదర్శంగా నిలిచి వివేకానందున వలె జాతి గర్వించదగ్గ వ్యక్తులుగా ఉన్నత శిఖరాల అధిరోహించాలన్నారు. యూత్ ఫెస్టివల్ కార్యక్రమంలో మెళియాపుట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాల, చాపర ఎస్ కే కే ప్రైవేట్ జూనియర్ కళాశాల, ఏకలవ్య జూనియర్ కళాశాల, పెద్దమడి రెసిడెన్షియల్ కళాశాల, మెళియాపుట్టి కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు యూత్ ఫెస్టివల్ పోటీలలో భాగంగా ఫోక్ డాన్స్, సాంగ్స్, పోయెట్రీ రైటింగ్, స్టోరీ రైటింగ్, పెయింటింగ్, డిక్లమేషన్, సైన్స్ మేల తదితర పోటీలను నిర్వహించారు.

**విజేతలు వీరే :** స్టోరీ విభాగంలో ఎస్. శృతి ఎస్ కే కళాశాల చాపర, పెయింటింగ్ విభాగంలో ఓ. అఖిల కేజీబీవీ మెళియాపుట్టి, డిక్లమేషన్ విభాగంలో కేజీబీవీ నుండి దీపిక జెన్న, ఫోక్ డాన్స్ విభాగంలో ప్రియాంక, భవిష్య టీం జీజే కాలేజ్ మెళియాపుట్టి, పెయింటింగ్ విభాగంలో అభిగాల్ సబర్, జీజే కాలేజ్ మెళియాపుట్టి, సైన్స్ మెల నుండి కాళీ ప్రసాద్ మహి, జి జె కాలేజ్, మెళియాపుట్టి వారు ప్రథమ స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపల్ చంద్రమౌళి తెలిపారు.

ఆయా విభాగాలలో గెలుపొందిన మండల స్థాయి విద్యార్థులకు జిల్లాస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. యూత్ ఫెస్టివల్ పోటీల కార్యక్రమంలో ప్రిన్సిపల్ చంద్రమౌళితోపాటు అధ్యాపకులు వైకుంఠరావు, మాధవరావు, సంజయ్ కుమార్, మాధురి, సంతోష్ కుమార్, రమణమూర్తి, నలిని, రోజా, నరసింహమూర్తి, భూలోకరావు, కృష్ణకుమారి, భాస్కరరావు, వివిధ కళాశాల నుండి వచ్చిన అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## జ్ఞానభారతిలో జాతీయ ఐక్యతా దినోత్సవం



**ఇచ్ఛాపురం, అక్టోబరు31(వార్త):** ఉక్కు మనిషి దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవంను జ్ఞాన భారతి పాఠశాలలో సెక్రటరీ సీఈవో జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, ప్రధానోపాధ్యాయురాలు రషీగా సుల్తానా, ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో



**జలుమూరు, అక్టోబరు 31(వార్త):** బసివాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ 2 ఎం వరప్రసాదరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం పాఠశాలకు చేరుకున్న ఆయన హెచ్ఎం రాధా రమణికు పలు సూచనలు సలహాలు అందజేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని మెనూ ప్రకారం మాత్రమే అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థుల రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీకి ఘన నివాళులు



**జలుమూరు, అక్టోబరు 31(వార్త):** భారత మాజీ ప్రధాన మంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఈ రోజు శ్రీకాకుళం హెడ్ ఆఫీస్‌లోని ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి శ్రద్ధాంజలి అర్పించారు. కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మామిడి సత్యనారాయణతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, “ఇందిరా గాంధీ ఉక్కు మహిళగా దేశ రాజకీయాల్లో అపూర్వ ముద్ర వేశారు. దేశ అభివృద్ధి దిశగా కీలక నిర్ణయాలు తీసుకుని, సామాజిక న్యాయానికి అంకితభావంతో సేవచేశారు” అని తెలిపారు.

## సర్దార్ జీవితం అందరికీ ఆదర్శం

**జలుమూరు, అక్టోబరు 31(వార్త):** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలను జలుమూరులోని మోడల్ ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. భారతదేశ ఏకత్వానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను విద్యార్థులకు వివరించారు. సర్దార్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులందరూ భావి భారత పౌరులుగా ఎదిగి అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఇప్పిలి మాధవరావు పాల్గొన్నారు.



జాతీయ

# వార్త

తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం




## 'వన్ ఇండియా వన్-నేషన్' వేడుకలు

**పలాస, అక్టోబరు 31(వార్త):** ఐక్యత దినోత్సవం సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని పలాస ఎస్.బి.ఎస్.వై.ఎమ్. డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ టి. ప్రవీణ్‌కుమారి అధ్యక్షతన జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతిని నిర్దేశించే వన్ నేషన్,వన్ ఇండియా నినాదమే జాతిని సమైక్యత చేసిందని చెప్పారు. ఈ వేడుకలో విద్యార్థి విద్యార్థినిలు ప్రతిజ్ఞ చేసి అనంతరం "వన్ ఇండియా వన్–నేషన్" నినాదాలతో కళాశాల నుండి పలాస కాశీబుగ్గ శ్రీనివాస్ లాడ్జి జంక్షన్ మీదుగా పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు అయిన ఎం. మాధురి, పి.జయమ్మ, బి.ధర్మారావు, ఎన్సిసి కేర్ టేకర్ వంకల రాజు, అధ్యాపకులు, వాలంటీర్లు, ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.




## వినియోగదారులకు నమ్మకమే ప్రధానం



**పలాస, అక్టోబరు 31(వార్త):** వినియోగదారుల నమ్మకమే ప్రధానమే అని, నమ్మకంగా ఉన్నప్పుడే వ్యాపారి అభివృద్ధి జరుగుతుందని కెవి గోపాల్ అన్నారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ ప్రజ్ఞ కాలేజ్ ఎదురుగా కె వి గోపాల్ అండ్ సన్స్ అధ్వర్యంలో భారత్ పెట్రోలియం సంస్థ పెట్రోల్ బంకును శుక్రవారం కొంచాడా భీమారావు, పెంట రాజ్ కుమార్ చేతుల మీదగా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రారంభించారు. బంకు యజమాని కె.వి గోపాల్ మాట్లాడుతూ వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్ ,డీజిల్ అందజేసి వాహనదారుల మన్ననలు పొందుతూ వ్యాపార పురోభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత్ పెట్రోలియం బంకు యజమాని కె.వి గోపాల్, ఇండస్ట్రియల్ కేజీ ట్రెజరీ కె.వి వినయ్, టిఎం సురేష్ అంటే, బిపిసిఎల్ సేల్స్ ఆఫీసర్ అన్విత ఎండూరి, కె.వి రామకృష్ణ, కె.వి శివకృష్ణ పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి వేడుకలు




**పలాస, అక్టోబరు 31(వార్త):** పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. పి.మధు, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డా. కె. గిరిజ ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపల్ డా. జె. వెంకటలక్ష్మి అధ్యక్షతన విద్యార్థినీ, విద్యార్థినులతో "ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. జె. వెంకటలక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని 562 సంస్థానాలను ఏకం చేసి భారత ఐక్యతను సాధించిన ఘనత సర్దార్ వల్లభభాయ్ పటేల్ దేనని పేర్కొన్నారు. ఆయన దృఢసంకల్పం, దూరదృష్టి, దేశప్రేమ నేటికీ యువతకు ప్రేరణగా నిలుస్తున్నాయని తెలిపారు. సర్దార్ పటేల్ స్మారకార్థంగా భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ పి. వెంకటరమణ, సైన్స్ విభాగ అధ్యక్షులు ఎన్. శ్రీనివాస్ పట్నాయక్, లైబ్రేరియన్ బి.నరసింహులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ

**పలాస, అక్టోబరు 31(వార్త):** ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రవేటికరణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ ఆధ్వర్యంలో ప్రజాఉద్యమం చేపట్టి, కోటి సంతకాల సేకరణ చేస్తున్నట్లు మాజీ మంత్రి డాక్టర్సీదిరి అప్పలరాజు వెల్లడించారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ, 24,31వ వార్డులకు సంబంధించి, సీతారామనగర్ లో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రవేటికరణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ రచ్చబండ మరియు కోటి సంతకాలు సేకరణ శుక్రవారం చేపట్టారు.కార్యక్రమం మాజీ మంత్రి డాక్టర్ సీదిరి.అప్పలరాజు ఆదేశాలతో,పట్టణ అధ్యక్షులు శిష్టు.గోపీ ఆధ్వర్యంలో 31వార్డు కౌన్సిలర్ జోగి.సతీష్, పట్టణ ఉపాధ్యక్షుడు నర్తు.వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో, వైస్సార్సీపీ రాష్ట్ర మునిసిపల్ విభాగం సంయుక్తంగా కార్యదర్శి బడగల బల్లయ్య, మునిసిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు (బుజ్జి), పట్టణ ఉపాధ్యక్షులు, గుజ్జు జోగారావు, వైస్సార్సీపీ పలాస నియోజకవర్గం ఉద్యోగులు, పింఛను దార్లు విభాగం అధ్యక్షుడు కంచరాన చినబాబు మాస్టర్, వైస్సార్సీపీ పలాస నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు బమ్మిడి సంతోష్ కుమార్, వైస్సార్సీపీ పలాస నియోజకవర్గం మేధావి వర్గం అధ్యక్షుడు పీవీ సతీష్‌కుమార్, పట్టణ వైస్సార్సీపీ యువజన విభాగం అధ్యక్షుడు పోతనపల్లి హరిప్రసాద్, వైస్సార్సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- కమిషనర్ నడిపేన రామారావు

**పలాస, అక్టోబరు 31(వార్త):** ప్రజలంతా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. శుక్రవారం పలాస–కాశీబుగ్గ పురపాలక సంఘంలో రోజువారి శానిటేషన్ పర్యవేక్షణలో భాగంగా పలు వార్డులలో కమిషనర్ పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు వలన కాలువలలో పేరుకు పోయిన సిల్టు ను జెసిబి ల సహాయంతో పలు వీధులలో తీయించడం జరిగింది. ఈ సందర్భంగా 3 రోడ్ జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా లేబర్ కాలనీ నుండి వచ్చిన ప్రధాన కాలువ, కేటీ రోడ్ లో మోర్ ఎదురుగా గల వర్షపు నీటి ప్రధాన కాలువ లలో జెసిబి లతో చెత్తాచెదారం తీయించడం జరిగిందని చెప్పారు. శివాజీ నగర్, లేబర్ కాలనీ,రామకృష్ణ మార్గ్, మొగిలిపాడు జంక్షన్ లలో పర్యటించి రోడ్లకి




ఇరువైపులా ఉన్న జంగిల్ను క్లియర్ చేసి, శానిటేషన్, వీధిలైట్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు.

పలు వీధులలో కలియ తిరుగుతూ ప్రజలకు శానిటేషన్ పై అవగాహన కల్పిస్తూ, మెరుగైన సక్రమ శానిటేషన్కు ప్రజా సహకారం అవసరమని అందువలన అందరూ సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచాలి




**పలాస, అక్టోబరు 31(వార్త):** రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మోటిక్ చార్జీలను తక్షణమే పెంచాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి యస్ యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పలాస సూది కొండలోని పిడిఎస్ యు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలగా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలు ప్రభుత్వాలు పెంచడం లేదని రాష్ట్రంలో నిత్యవసర వస్తువు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు. హై స్కూల్ హాస్టల్ విద్యార్థులకు 1400, కాలేజీ హాస్టల్ విద్యార్థులకు 1600 రూపాయలు మెస్ చార్జీలు ఇస్తున్నారు. ఈ మెస్చార్జీలతో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందదు. కనుక పెరిగిన ధరలకు అనుగుణంగా నెలకు 3000 రూపాయలకు మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కాలంలో అనేక సంక్షేమ హాస్టల్ విద్యార్థులు అస్తవ్యస్తకు గురై అనారోగ్యం పాలవుతున్న పరిస్థితులు ఉన్నాయని, ప్రతి హాస్టల్ లో మెడికల్ చెకప్ లు నిర్వహించాలని, హాస్టల్స్ నిర్వహణకు ప్రతి హాస్టల్ కు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న కుక్క, కమాటి, వాచ్మెన్ వంటి పోస్టు అన్నింటిని భర్తీ చేయాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యు నాయకులు విజయ్ ,ధనుంజయ్, భరత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువజనోత్సవాలు

**ఇచ్ఛాపురం, అక్టోబరు 31(వార్త):** ఇచ్ఛాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) లో యువజనోత్సవ పోటీలు ప్రిన్సిపాల్ చింతాడ శరత్ బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలు నిర్వహణకు మద్దతుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలు సహకరించారు. ఈ పోటీలు లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు, ప్రభుత్వ జూనియర్ కళాశాలబాలికలు, ఏపీ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్, కేజీబీవీ జూనియర్ కాలేజ్,స్వర్ణభారతి జూనియర్ కాలేజ్ మరియు ఆదిత్య జూనియర్ కాలేజ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో భాగముగా చిత్రలేఖనం, ప్రసంగం, జానపద నృత్యం, జానపద గేయం, పోయెట్రీ రైటింగ్ మొదలగు విభాగాలపై పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో జానపద నృత్యాలు విభాగంలో కేజీబీవీ కాలేజీ విద్యార్థినులు ప్రథమ బహుమతి గెలుచుకున్నారు.జానపద గేయ విభాగం లో ఏపీ మోడల్ స్కూల్ కాలేజీ విద్యార్థినులు అలాగే చిత్రలేఖనం విభాగంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు విద్యార్థి కప్ప అభిషేక్ రెడ్డి ప్రథమ స్థానం గెలుచుకున్నాడు. పోయెట్రీ రైటింగ్ మరియు ప్రసంగం విభాగంలో కేజీబీవీ విద్యార్థిని సిహెచ్ సోనీ ప్రథమ బహుమతి గెలుచుకుంది. కథారచన విభాగంలో విష్ణు ప్రియ రథో ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలు విద్యార్థిని ప్రథమ బహుమతి గెలుచుకుంది. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల ప్రిన్సిపాల్ నవ్యశ్రీ మహంతి, సీనియర్ అధ్యాపకులు ప్రియా సుధాకర్, బాలుర కళాశాల ఏజీఎంఓ నల్లాన రమేష్, సీనియర్ అధ్యాపకులు బోరుభద్ర సురేష్‌కుమార్, పైడి సురేష్ కుమార్, చింతాడ పాపారావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



# అమరులైన పోలీసుల త్యాగాలు వృధా కానివ్వం




**పలాస, అక్టోబరు 31(వార్త):** పోలీసు అమరవీరుల త్యాగాలు వృధా కానీయమని, పోలీసుల త్యాగాలు మరువలేనివని కాశీబుగ్గ సీఐ పి. సూర్యనారాయణ అన్నారు. కాశిబుగ్గ సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది పలాస ఆర్టిసి కాంప్లెక్స్ నుండి కాశిబుగ్గ బస్టాండ్ వరకు శుక్రవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్స వం సందర్భంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక శ్రీనివాస లాడ్జ్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి పోలీసు అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా కాశిబుగ్గ సిఐ పి సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం పోలీసులు రాత్రింబవళ్లు పనిచేయటమే కాక శాంతి భద్రతల పరిరక్షణలో అనేకమంది అమరులైన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాశీబుగ్గ పోలీస్ సబ్ డివిజన్ సి ఐలు, ఎస్సైలు, కాశిబుగ్గ ఎస్ఐ ఎన్. నరసింహమూర్తి, పోలీసు అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.


Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546